# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 179 మంగళవారం 10- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం...

# రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు



**నంద్యాల, మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. తప్పు జరగకుండా చూస్తాం..

వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు.

**శ్రీవారి ప్రసాదాన్ని వదల్లేదు..**

గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు.

**ఇదే నా సంకల్పం...**

2లో



## ఏపీ లిక్కర్ స్కామ్..

### ఆ ముగ్గురికి ఈడీ నోటీసులు

**అమరావతి, మార్చి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. మద్యం కుంభకోణంలో నిందితులు గా ఉన్న ధనుంజయరెడ్డి, వెంకటేష్ నాయుడు, చాణక్యలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తీసుకురావాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. నేడు(సోమవా రం) విచారణకు హాజరుకావాలని ఈడీ ఆదేశిం చింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ మద్యం స్కామ్‌లో వేల కోట్ల రూపాయల కమీషన్లు, మనీలాండరింగ్ జరిగిన ట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే రూ.441 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీ సిట్ ఇచ్చిన రిపోర్టు ల ఆధారంగా కీలక నిందితులకు సంబంధించిన ఆస్తులను భారీ ఎత్తున జప్తు చేసింది. ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి, చాణక్య, వాసుదేవరెడ్డికి చెందిన రూ.441 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.




### టీమిండియా గెలుపుపై

## మోదీ ప్రశంసలు..

**న్యూఢిల్లీ, మార్చి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** భారత క్రికెట్ జట్టు మరోసారి గర్జించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను చిత్తు చేస్తూ భారత్ మూడోసారి ౧20 ప్రపంచ కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో భారత్ కేవలం ట్రోఫీని గెలవడమే కాకుండా సొంత గడ్డపై టైటిల్ సాధించిన తొలి జట్టుగా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రాత్మక విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. మూడోసారి విశ్వవిజేతగా నిలిచిన టీమిండియాను ఆయన ఆకాశానికెత్తారు. ఈ విజయం కేవలం క్రీడా విజయం మాత్రమే కాదని.. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని ప్రధాని కొనియాడారు.

**ఛాంపియన్లకు మోదీ అభినందనలు**

సోషల్ మీడియా వేదికగా స్పందించిన ప్రధాని మోదీ, భారత క్రికెటర్ల నైపుణ్యాన్ని అభినందించారు. "ఛాంపియన్స్.. మీ అద్భుతమైన నైపుణ్యం, దృఢ సంకల్పం దేశాన్ని గర్వపడేలా చేశాయి. ఈ విజయం ప్రతి భారతీయుడి హృదయాన్ని ఆనందంతో నింపింది. వెల్ డన్ టీమిండియా" అని ప్రధాని ట్వీట్ చేశారు.

**కేంద్ర మంత్రుల అభినందనలు**

ప్రధానితో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా జట్టు విజయాన్ని అభినందించారు. "ఎంత అద్భుతమైన విజయం.. ప్రపంచ ఛాంపియన్లకు సెల్యూట్.. మీ అసాధారణ ప్రదర్శన దేశానికి గర్వాన్ని తెచ్చిపెట్టింది" అని హోంమంత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. మన క్రికెటర్లు తమ అద్భుత నైపుణ్యంతో దేశాన్ని ప్రపంచ స్థాయిలో గర్వపడేలా చేశారని రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు.

# ఆస్పత్రుల్లో ఏఐ సేవలు

**అమరావతి, మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కృత్రిమ మేధ(ఏఐ) వినియోగంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 మంది ఇన్నోవేటర్లు ఏకకాలంలో 40 పరికరాల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారన్నారు. దీనివల్ల తక్కువ సమయంలోనే వ్యాధి నిర్ధారణ అవుతుందని, దీంతో రోగులకు చికిత్స అందించేందుకు వైద్యులకు సమయం ఆదా అవుతుందని చెప్పారు. విశాఖపట్నం, అనంతపురం, గుంటూరు, కాకినాడ ప్రభుత్వాస్పత్రుల్లో, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, పార్వతీపురం, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో వివిధ రకాల పరీక్ష లు చేస్తున్నామని చెప్పారు. రోగులు, వైద్యుల మధ్య జరిగే సంభాషణను రికార్డింగ్ చేయడం, దగ్గు ద్వారా టీబీని గుర్తించడం, గుండెజబ్బులు, రక్తహీనతను గుర్తించడం,



సర్వైకల్ క్యాన్సర్ చికిత్సలో ఏఐ కెమెరా వినియోగం, చిన్నపిల్లల్లో న్యూరాలజికల్ డిజార్డర్స్, క్యాటరాక్ట్, గ్లాకోమా, రక్తహీనత, ఇతర పరీక్షలకు ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగిస్తారని తెలిపా రు. ఇటీవల ఆస్పత్రుల్లో పైలట్ విధానంలో ప్రారంభమైన వీటి ఫలితాలపై సీఎం చంద్రబాబుకు నివేదిక అందిస్తామని మంత్రి తెలిపారు.



## జగన్ పై మంత్రి నారాయణ ధ్వజం

**నెల్లూరు, మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లపాటు చెత్తపాలన సాగించారని సెటైర్లు గుప్పించారు. ఈరోజు(సోమవారం) నెల్లూరు జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు.

2లో

## మహిళల గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదం: మంత్రి సవిత

**పెనుకొండ, మార్చి 09, క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మహిళల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిండు అసెంబ్లీలో తల్లి లాంటి నారా భువనేశ్వరిని అవమానించారంటూ మండిపడ్డారు. సొంత తల్లి, చెల్లికి, చిన్నాన్న



కుమార్తెకు న్యాయం చేయని వ్యక్తి వైఎస్ జగన్ అని అభివర్ణించారు. ఇంట్లో వారిని బజారు పాలు చేశారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై

2లో

## మంతెనకు యోగా, నేచరోపతి విభాగ సలహాదారుగా బాధ్యతలు

**అమరావతి, మార్చి 9, క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజును నియమిస్తూ ప్రభుత్వం ఈరోజు(సోమవారం) అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మంతెనకు యోగా నేచరోపతి విభాగానికి సలహాదారుగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. కేబినెట్ హోదాతో పాటు హానరరీ అడ్వైజర్‌గా బాధ్యతలు అప్పగిం చింది. రెండు సంవత్సరాల పదవీకాలం వరకు ఆయన సేవలు కొనసాగనున్నాయి. వాహనం, కార్యాలయం, సిబ్బంది సౌకర్యా లతో పాటు అధికారిక పర్యటనలకు ట్రావెల్



అలవెన్స్ కూడా కల్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టమైన ఆదేశాలు ఇవ్వబడ్డాయి. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ జి. సాయి ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

2లో




## కొత్త సుప్రీంను టార్గెట్ చేయవద్దన్న చైనా

**టెహ్రాన్, మార్చి 9, క్రైమ్ కౌంటర్ న్యూ స్):** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు జరిపి ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీని మట్టుబెట్టడంతో పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ తన దాడులను లెబనాన్, బీరుట్‌కు విస్తరించింది. ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా

2లో

## లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం.. రెచ్చగొడితే కఠిన చర్యలు తప్పవు: సీఎం చంద్రబాబు

కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు.

రైతే రాజు కావాలి..డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.


## జగన్ పై మంత్రి నారాయణ ధ్వజం

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో కోటి 53లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని అన్నారు. మొత్తం చెత్తని క్లియర్ చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ అన్నారు. ఇప్పటికీ కోటీ 15లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 10 వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు మొదలుపెట్టామని.. వాటిలో రెండు పూర్తి చేశామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో మిగిలిన వాటిని పూర్తిచేసి ఉంటే, ఈ పరిస్థితి ఉండేది కాదని చెప్పుకొచ్చారు. ఏపీలోని ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## మహిళల గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదం: మంత్రి సవిత

జరిగిన అత్యాచారాలు, దారుణాలు అంతా చూశారన్నారు. మహిళా ద్రోహి సీఎం చంద్రబాబు అంటూ జగన్ మాట్లాడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే మహిళలపై కూడా కేసులు పెట్టారంటూ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సవిత తూర్పారబట్టారు. హిందువులు, మహిళలు, బీసీల అభివృద్ధి అంటే సరిపోదంటూ జగన్‌కు చురకలంటించారు. మీ హయాంలో జరిగిన అరాచకాలపై నివేదిక తయారు చేసి గవర్నర్‌కు ఇప్పటికే అందజేశామన్నారు.రాయలసీమ సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని కుండ బద్దలు కొట్టారు. వారు రాయలసీమ ద్రోహులున్నారు. ఏ రోజు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైసీపీ నాయకులు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజలు, మహిళలు చాలా క్లారిటీగా ఉన్నారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది పూలే ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మంత్రి సబితా తెలిపారు.ఇప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మాత్రమే మహిళా సాధికారత కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. మహిళలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రబాబేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

## నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ లెక్కింపు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి .పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,అడిగొప్పుల గ్రామంలో నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల (జాతర ) మహోత్సవము 2026 సందర్భముగా దేవస్థానం నందు అమ్మవారికి భక్తులు కానుకలు మరియు ముడుపులు హుండీ నందు సమర్పించిన వాటిని దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ యాగంటి వెంకటేశ్వర్లు మరియు పర్యవేక్షణ అధికారిగా జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీయుత గుజ్జుల అచ్యుత వెంకట శ్రీనివాస్ పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు లెక్కించగా అమ్మవారి హూండీ ఆదాయం రూ 17,63,463/- దర్శనం టికెట్స్ ద్వారా రూ. 5,07,480/- విరాళాల ద్వారా రూ. 1,78,921/- లడ్డు ప్రసాదం ద్వారా రూ. 3,87,000/- వెరశి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవమునకు మొత్తం రూ. 28,36,864/- ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.

## కొత్త సుప్రీంను టార్గెట్ చేయవద్దన్న చైనా

స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. ఇరాన్‌ను విడగొట్టి దేశం నుంచి చమురును తరలించాలని అమెరికా ప్లాన్ చేస్తోందని టెహ్రాన్ ఆరోపిస్తోంది. ఇరాన్ కొత్త సుప్రీం నేతగా ఎన్నికైన మొజ్తాబా ఖమేనీకి పూర్తి బాసటగా నిలుస్తామని ఆదేశ మిలటరీ ప్రకటించింది. తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం నేతకు రష్యా అభినందనలు చెప్పగా, కొత్త సుప్రీంను మట్టుబెడతామంటూ ఇజ్రాయెల్ మిలటరీ చేస్తున్న హెచ్చరికలతో చైనా విభేదించింది.దేశాన్ని ముందుకు నడిపించండి: పుతిన్

ఇరాన్ కొత్త సుప్రీం నేతగా నియమితులైన మొజ్తాబా ఖమేనీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ అభినందనలు తెలియజేశారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ వెల్లడించింది. మొజ్తాబా తన తండ్రి అలీ ఖమేనీ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశాన్ని గౌరవప్రదంగా ముందుకు నడిపిస్తారన్న ఆశాభావాన్ని పుతిన్ వ్యక్తం చేశారు. కొత్త నేత ప్రస్తుత సంక్లిష్ట దశలో దేశానికి దిశానిర్దేశం చేస్తూ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తారని నమ్ముతున్నట్టు పేర్కొన్నారు.

నాయకత్వ మార్పిడి అంతర్గత విషయం: చైనా

ఇరాన్ సుప్రీం నేతగా ఎవరిని ఎన్నుకున్నా తమ తదుపరి టార్గెట్ ఆయనే అవుతాడని ఇజ్రాయెల్ మిటలరీ ఇటీవల చేసిన హెచ్చరికలపై చైనా ఘాటుగా స్పందించింది. నాయకత్వ మార్పిడి అనేది ఆదేశ అంతర్గత వ్యవహారమని, ఇరాన్ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాంతీయ సమగ్రతను తప్పనిసరిగా గౌరవించాలని బీజింగ్ ఒక ప్రకటనలో పేర్కొంది.

## మంతెనకు యోగా, నేచరోపతి విభాగ సలహాదారుగా బాధ్యతలు

మరోవైపు.. ఏపీ రాష్ట్ర పోలీస్ నోడల్ ఆఫీసర్‌గా ఎన్. మధుసూదన రెడ్డి నియామకం జరిగింది. అడిషనల్ డీజీపీగా(లా అండ్ ఆర్డర్) ఉన్న మధుసూదన రెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల కమిషన్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ నుంచి జీఓ ఆర్.టి. నెం.519 జారీ అయింది. ఎన్నికల సమన్వయం కోసం స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్‌గా ఎన్. మధుసూదన రెడ్డి పని చేయనున్నారు. అవసరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీకి ప్రభుత్వం సూచించింది.

## రామారావుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు గ్రామ నాయకులు చిరుమామిళ్ల రామారావు పెదకర్మ కార్యక్రమాన్ని సోమవారం హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.

## మెట్లు లేక శుభ్రం చేయని త్రాగునీటి ట్యాంకు నీటిని రెండు సంవత్సరాలుగా తాగుతున్నాం. బాగు చేయండి అని వేడుకున్నా పట్టించుకోవడం లేదు

*– వెంటనే మెట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలి–సిపిఎం*







**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** పల్నాడు జిల్లా , క్రోసూరు మండలం మరియు పంచాయతీలోని ఎస్సీ కాలనీ నందు గల త్రాగునీటి ట్యాంకుకు శాశ్వత మెట్లు బిగించి, శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పంచాయతీ అధికారి వారికి , క్రోసూరు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో అర్జీ ఇవ్వడమైనది. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి చిలకా ఏషియ్య మాట్లాడుతూ , గత రెండు సంవత్సరాలుగా మంచినీటి ట్యాంకు శుభ్రం చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని, ఒక సంవత్సరం నుండి ట్యాంకు గల మెట్లు పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో, శాశ్వత మెట్లు నిర్మాణం చేపట్టాలని పలుమార్లు స్థానిక మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి మరమ్మత్తులు చేపట్టకుండా , ట్యాంకు శుభ్రం చేయకుండా త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని అన్నారు . దాదాపు 300 కుటుంబాలకు త్రాగునీరు అందిస్తున్న ఈ ట్యాంకు శుభ్రం చేయకపోవడం వలన ఎప్పుడు కలుషిత నీటిని త్రాగి అనారోగ్యానికి గురి అవుతామో అని భయంతో ప్రజలు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఎం మండల కార్యదర్శి తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అధికారులు అనేకసార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పరిష్కారం చేయకుండా పంచాయతీ వారి మీద ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఆరడబ్ల్యూఎస్ అధికారుల మీద పంచాయతీ అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని , వెంటనే పరిష్కారము చేయాలని, అదే విధంగా గ్రామంలో జల జీవన్ మిషన్ క్రింద పైపులు వేసినప్పటికీ త్రాగునీరు సరఫరా కావడం లేదని, మరికొన్ని ప్రాంతాలకు పైపులైను అసలు వేయలేదని , అన్ని ప్రాంతాలకు పైపులైను వేసి ఇంటింటికి కులాయిలను బిగించి, ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వెంటనే ఈ విషయమై జిల్లా పంచాయతీ అధికారి స్పందిస్తూ వెంటనే శాశ్వత మెట్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లా తీఏం అధికారి వారికి తగిన చర్యలు చేపట్టి, వెంటనే సమస్యను పరిష్కరించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై త్వరిత విచారణ జరపాలి: ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన 71 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు.ఫిర్యాదిదారులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. భూ, ఆర్థిక తగాదాలు, అత్తింటి వేధింపులు, ఉద్యోగ మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చినట్లు తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు తమ ఫిర్యాదులను స్థానిక పోలీస్ స్టేషన్లు, సర్కిల్, సబ్‌డివిజన్ కార్యాలయాల్లో కూడా సమర్పించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ వి.వి. రమణ కుమార్, ఇన్స్పెక్టర్లు



నాగరాజు, మల్లికార్జునరావు, సీఐ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కౌంటర్
గుంటూరు

## పాస్ బుక్ లు అందించిన ఎమ్మెల్యే ప్రవీణ్ ఎమ్మార్వో ధనలక్ష్మి






**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం గారపాడు గ్రామంలో రైతులకు మంజూరైన పాస్ బుక్ లను పెదకూరపాడు మండల తాసిల్దార్ ఎన్. ధనలక్ష్మితో కలిసి పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సోమవారం పంపిణీ చేశారు .
రాజముద్రతో ముద్రించిన పాస్ బుక్ లను ఎమ్మార్వో, స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే. పాస్ బుక్ రైతుల హక్కులను తెలిజేసే ఆస్తి అని దీనిపై గతంలో జగన్ తన ఫోటోలు వేసుకుని తప్పు చేశారన్న ఎమ్మెల్యే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ ముద్రతో పాస్ బుక్ లను అందించి రైతులకు అండగా నిలిచారన్న ఎమ్మెల్యే. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పెనుముచ్చు రామారావు, రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, నీటి సంఘం అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, మండల మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మక్కిన సాగర్, మద్దినేని వెంకట సత్యనారాయణ, నెల్లూరి మల్లికార్జున్, ముంతాజ్, నాదెండ్ల కల్పన, మరియు ఇంకా వివిధ హోదాల్లో ఉన్న ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చిన్నయ్యకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** అమరావతి మండలం అత్తలూరు గ్రామ నాయకులు బంకా చిన్నయ్య మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం గ్రామంలో ఇటీవల పాస్టర్ నతానియేలు సతీమణి మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆయన వెంట అమరావతి మండల అధ్యక్షులు మంచినేని రాజా, అచ్చంపేట మండల అధ్యక్షులు నందిగామ ఆశీర్వాదం, అత్తులూరు నాయకులు నెట్టెం హరిబాబు, గంటా రాజేష్, గంగాధర్ తదితరులు ఉన్నారు

## విద్యావంతులైన మహిళలే ఇంటింటా సైనికులు మాగులూరి భానుప్రకాష్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సృష్టించే శక్తి భూ'మాత' కు, మాతృమూర్తికి మాత్రమే సాధ్యం. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారతీయ సమాజం. 140 కోట్లమంది ప్రజలు.. భిన్న సంస్కృతులు, భిన్న ఆచార సంప్రదాయాలు. అయినా ఒక సంఘంగా మనందరినీ ఏకతాటిపై కలిపి ఉంచేది, ఉంచుతున్నదీ విద్య, విజ్ఞానం, విచక్షణ మరియు వ్యవస్థ. నేటి మన భారతీయ మహిళ, వ్యక్తిగత, కుటుంబ, పిల్లల భాద్యతలతోపాటు తమ కుటుంబ జీవనోపాధికి కష్టపడుతూ సమాజంలో సగమై, ఎన్నో సమస్యలను అధిగమిస్తూ ఎంచుకున్న రంగమేదైనా పురోగమిస్తున్నారు. ముఖ్యంగా ఇంట్లో మహిళ విద్యావంతురాలైతే ఆ కుటుంబం స్థితిగతులు మారతాయి. వారి ఆత్మవిశ్వాసం, కార్యాచరణ తప్పకుండా కుటుంబ పురోగతికి మూలాలుగా నిలుస్తాయి. సరిహద్దులో సైనికులు దేశాన్ని కాపాడితే, దేశంలో అంతర్గతంగా ప్రతి ఇంట్లో విద్యావంతురాలైన మహిళ కుటుంబాన్ని, సంఘాన్ని రక్షించే సైనికునితో సమానం. ఈనాడు విద్య, వైద్య, సంఘ, సామాజిక, కుటుంబ, పాలనా పరంగా.. తమ సహనశీలతతో, కార్యదక్షతతో, త్యాగనిరతితో సమాజ ప్రగతి, పురోగతికి ప్రత్యక్షదైవాలుగా నిలిచిన, నడయాడిన మహిళామణులందరికీ వినమ్ర వందనం అభివందనం మాగులూరి ఫౌండేషన్ అధినేత ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్.

## ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోరుతూ వినతి



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం స్టేషన్‌లో ఉన్న బ్రిడ్జి దూరంగా ఉండటంతో ప్రయాణికులు గత్యంతరం లేకుండా పట్టాలు దాటి వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా స్టేషన్ మధ్య భాగంలో అందరికీ సులభంగా చేరుకునేలా కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్‌ను కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చల్లారెడ్డి పాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు కీర్తి పూర్ణ, పోతరాజు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఎన్నో సంవత్సరాలుగా, ప్రతినెలా పెదకూరపాడు, సత్తెనపల్లి మండలాల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకూ పౌష్టికాహారం అందిస్తున్న మాగులూరి ఫౌండేషన్, స్థానిక పెదకూరపాడు ఆరోగ్యకేంద్రంలో పెదకూరపాడు మండల తహసీల్దారు ధనలక్ష్మి అతిధిగా మహిళా దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళా లోకానికి ఎమ్మార్వో ధనలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నేడు పలు రంగాలలో సమాన ప్రాతినిధ్యం వహిస్తూ, ఆపై కుటుంబ, పిల్లల భాద్యతలనూ నిర్వహిస్తూ అసమాన ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ప్రతి ఇంట్లో ఆడపిల్లలు విద్యావంతులు కావాలని, విద్యావంతురాలైన మహిళ కుటుంబాన్ని ఆపై దేశ ప్రగతికి కారణభూతమవుతుందన్నారు. పలు మండలాలలో గ్రామీణ పేద కుటుంబాల బాలికలకు విద్యావసరాల పట్ల చేయూతనందిస్తూ, లాప్ టాప్ లు, ఉపకార వేతనాలుఅందిస్తున్న మాగులూరి ఫౌండేషన్ సభ్యులను తహసీల్దారు ధనలక్ష్మి, వైద్యులు, సిబ్బంది అభినందించారు. గర్భిణీ స్త్రీలకూ ఆరోగ కేంద్రంలో పౌష్టికాహారం అందించారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని USFI భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కూర జాన్ బాబు డిమాండ్

**గుంటూరు జిల్లా ఇంచార్జ్ కూర జాన్ బాబు మార్చి 9 ప్రభన్యూస్** నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంచడం సరి కాదన్నారు, ప్రపంచంలో జరుగుతున్న, యుద్దాలను సాగుగా తీసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ధరలు తగ్గించేందుకు కృషి చేయాలని, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కూర జాన్ బాబు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత జాగృతి సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కూర ఝాన్సీ రాణి శ్రీరామ్ యోహాన్, కుమారి, సువార్తమ్మ, దావీదు, శ్రీరామ్ ముని, పెద్దపల్లి చంద్రశేఖర్ మనీ శ్రీకాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు,





# మిరప సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించండి.



## ఏజీపీగా నియామకం..

## ఎమ్మెల్యేను కలిసిన పాశం పిచ్చయ్య

**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కనిగిరి సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) ఏజీపీగా నూతనంగా నియమితులైన సీనియర్ అడ్వకేట్ పాశం పిచ్చయ్య శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్లు ఆర్. తిరుపతి రెడ్డి, కొప్పలి సురేష్, అచ్యుత సుబ్బారావు, నంబుల నాగరాజు, సయ్యద్ యాసిన్, హనుమంతునిపాడు మండల టీడీపీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, పిన్నిక కృష్ణ సుబ్రమణ్యం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిలోని బాత్రూంలో ఇద్దరు యువతుల ఆత్మహత్య, స్పందించిన మస్క్



**మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కృత్రిమ మేధ సాయంతో ఇద్దరు యువతులు ప్రాణాలు తీసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. గుజరాత్‌లోని సూరత్‌లో చోటుచేసుకున్న ఈ విషాదకర ఉదంతంపై టెక్ దిగ్గజం, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ స్పందించారు. ముఖ్యంగా చాట్ జీపీటీ సాయంతో గుడిలోని బాత్రూంలో వారు ప్రాణాలు తీసుకోవడంపై.. ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది అత్యంత భయానకమైన విషయమంటూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

అసలేం జరిగిందంటే..?

సూరత్‌కు చెందిన 18, 20 ఏళ్ల వయసు కల్గిన ఇద్దరు యువతులు ప్రాణ స్నేహితులు. గత శుక్రవారం కాలేజీకి వెళ్లిన వారు సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. వారి ఫోన్లను ట్రాక్ చేయగా.. సూరత్‌లోని ప్రసిద్ధ స్వామినారాయణ ఆలయం వద్ద వారి లొకేషన్ చూపించింది. దీంతో వెంటనే వారు ఆలయానికి చేరుకున్నారు. అక్కడే ఆలయ ఆవరణలో వారి స్కూటర్ పార్క్ చేసి ఉండటాన్ని గుర్తించిన పోలీసులు.. సీసీటీవి దృశ్యాలను పరిశీలించారు. దీంతో వారు ఆలయ వాష్‌రూమ్‌లోకి వెళ్లినట్లు తేలింది. అయితే లోపలికి వెళ్లిన వారు ఎంతకూ బయట రాలేదు. దీంతో పోలీసులే బాత్రూం లోపలికి వెళ్లి చూడగా ఇద్దరూ విగతజీవులుగా పడి ఉన్నారు.

సెర్చ్ హిస్టరీలో బయటపడ్డ భయంకర నిజాలు.. అయితే వారిద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులకు విషయాన? తెలిపారు. ఆపై వారు ఎలా చనిపోయారోనని విచారణ జరపగా.. పోలీసుల ప్రాథమిక విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. యువతుల మృతదేహాల వద్ద అనస్థీషియా బాటిల్స్, సిరంజీలు లభించాయి. సూరత్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌పీ గోహిల్ తెలిపిన వివరాల ప్రకారం.. యువతుల ఫోన్లను అన్‌లాక్ చేసి చూడగా, వారి చాట్‌జీపీటీ సెర్చ్ హిస్టరీలో "ఆత్మహత్యకు ఏ డ్రగ్స్ వాడాలి?", "సులభంగా ప్రాణాలు ఎలా తీసుకోవాలి?" వంటి ప్రశ్నలు ఉన్నాయి. గతంలో ఒక మహిళ అనస్థీషియా ఇంజెక్ట్ చేసుకుని ఆత్మహత్య చేసుకున్న వార్తకు సంబంధించిన స్క్రీన్ షాట్ కూడా వారి గ్యాలరీలో కనిపించింది. చాట్‌జీపీటీ ఇచ్చిన సమాచారంతోనే వారు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించగా.. ఈ వార్త నెట్టింట వైరల్ అయింది. అయితే తాజాగా ఈ ఘటనపై ఎక్స్ వేదికగా ఎలాన్ మస్క్ స్పందించారు. భయంకరమైన వార్త అంటూ ఒక్క ముక్కలో తన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఓపెన్ ఏఐ సంస్థతో న్యాయపోరాటం చేస్తున్న మస్క్.. చాట్‌జీపీటీ వంటి ఏఐ సాధనాలు ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో ఈ ఘటనతో నిరూపితమైందని పరోక్షంగా విమర్శించారు. తన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' వల్ల ఇప్పటివరకు ఎవరూ ఆత్మహత్య చేసుకోలేదని, కానీ చాట్‌జీపీటీ వల్ల ఇలాంటి ప్రాణాలు పోతున్నాయని గతంలోనే ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేయడం గమనార్హం.





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** సత్తెనపల్లి మండలం 88 తాళ్లూరు గ్రామంలో మిరప సాగు చేయుచున్న రైతులకు ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం లామ్ ఫామ్ నుండి వచ్చిన శ్రీమతి టి. విజయలక్ష్మి గారు సీనియర్ వ్యాధి శాస్త్రవేత్త మరియు ఉద్యాన అధికారి యన్.సురేష్ గారు సందర్శించి మిరపలో పాటించవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త గారు మాట్లాడుతూ మిరప లో ఎండు తెగులు మరియు నల్ల తామర పురుగు నివారణ కొరకు రైతు సోదరులు ఈ కింద తెలిపిన నివారణ చర్యలను పాటించాలని తెలియజేశారు.

ఎండు తెగులు నివారణకు రైతులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సి క్లోరైడ్ తెగులు మందును మూడు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలుపుకొని మొక్కల మొదలు దగ్గర పోయాలి.

మొక్కలకు అవసరమైనంత నీరు మాత్రమే ఇవ్వాలి ఎక్కువ మోతాదులో నీరు ఇవ్వకూడదు.

పంట మార్పిడి పద్ధతిని రైతులు తప్పకుండా పాటించాలి.

జనుము మరియు జీలుగ వంటి పచ్చిరొట్ట పైర్లు వేసుకొని భూముల్లో కలియదున్నాలి.

90 కేజీల బాగా చివికిన పశువుల ఎరువుకు 10 కేజీల వేప పిండి మరియు రెండు కేజీల ట్రైకోడెర్మా విరిడే కలుపుకొని నీడలో వారం రోజులు బాగా మగ్గే విధంగా ఉంచుకొని తరువాత ప్రధాన పొలంలో వేసుకోవాలి.

నల్ల తామర పురుగు నివారణకు తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు:లి భూమిలో పదును చూసుకొని ఎకరానికి 200 కేజీల వేపచెక్కను వేసుకోవాలి.జీవన ఎరువులతో పాటు సిఫారసు చేయబడిన రసాయనిక ఎరువులను తగిన మోతాదులో వేసుకోవాలి. నత్రజని ఎరువులను మోతాదుకు మించి వాడకూడదు. అవకాశం ఉన్నచోట సిల్వర్ రీఫ్లెక్టెడ్ పాలిథిన్ మల్చ్ మరియు డ్రిప్ ద్వారా నీటిని అందించినట్లయితే ఈ నల్ల తామర పురుగు యొక్క ఉదృతిని తగ్గించుకోవచ్చు.

పంట బెట్టకు గురికాకుండా చూసుకోవాలి.

రైతులు సామూహికంగా నీలి రంగు జిగురు అట్టలను ఎకరానికి 40-50 వరకు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకోవడం ద్వారా తల్లిపురుగుల ఉదృతిని తగ్గించుకోవచ్చు.

వివిధ రకాల కలుపు మొక్కలు పురుగుకు అవాసాలుగా ఉంటాయి, కాబట్టి పొలం గట్ల మీద వున్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలి.

వాతావరణం చల్లగా ఉన్నప్పుడు బవేరియా బస్సియానా మరియు లికాని సీలియం లీకాని అనే జీవ శిలీంద్ర నాశనులను 5గ్రా. / లీటరు నీటికి జిగురుతో కలిపి పిచికారి చేయాలి.

వేప సంబంధిత పురుగు మందులు అంటే 5% వేపగింజల కషాయాన్ని కాని, వేపనూనె 10,000పి.పి.ఎం. ఏ 1మి.లీ. గాని లేదా కానుగనూనె 2 మి.లీ. / లీటరు నీటికి జిగురుతో కలిపి పిచికారి చేయాలి. ఈ మందులను సిఫారసు చేసిన ఇతర మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చు

బ్రోఫ్లానిలైడ్ 300+/ా రాజ ఎకరానికి 34 మీ.లీ. లేదా ఫ్లక్సామెటమైడ్ 10 జుజ ఎకరానికి 160 మీ.లీ. లేదా ఐసోసైక్లోసీరం ఎకరానికి 240 మీ.లీ. లేదా ఫిప్రోనిల్ 80% ఔ+ ఎకరానికి 40 గ్రా. ఫిప్రోనిల్ 5%ాజ ఎకరానికి 400 మీ.లీ. లేదా స్పైరోటెట్రామెట్ 15.30% ఎకరానికి 200 మీ.లీ. లేదా. థయామెథొక్సాం 25ఔ+ ఎకరానికి 80 గ్రా. లేదా స్పినటోరం 11.7%ాజ ఎకరానికి 200 మీ.లీ. వంటి రసాయన పురుగు మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు.

వైరస్ తెగుళ్ల నివారణకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

వివిధ రకాల కలుపు మొక్కలు ముఖ్యంగా సర్కారు తుమ్మ (ప్రొసోఫిస్), తుత్తురుటెండ, ఉమ్మెత్త వంటి కలుపు జాతి మొక్కలు తెల్లదోమలకు అవాసాలుగా ఉంటాయి. కాబట్టి పొలం గట్ల మీద వున్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు నిర్మూలించాలి.

వైరస్ సోకిన మొక్కలను గమనించినట్లయితే, తెగులు సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు పీకి నాశనం చేయాలి. సిఫారుసు చేసిన మందులను మార్చి మార్చి పిచికారి చేయాలి.

పొలంలో అక్కడక్కడ గ్రీజు లేదా ఆముదము పూసిన పసుపు రంగు అట్టలు (8-10/ ఎకరాకు) పెట్టుకొని తెల్లదోమ ఉనికిని తెలుసు కోవడంతో పాటు కొంత వరకు ఉధృతి తగ్గించవచ్చు.

5 శాతము వేప గింజల కషాయము లేదా అజాడిరక్టిన్ 10000 పి.పి.యం. లీటరు నీటికి 1 మి.లీ. చొప్పున పిచికారి చేసి వైరస్ ను వ్యాప్తి చేసే రసం పీల్చు పురుగులను అరికట్టవచ్చును. దీనిని ఇతర పురుగు మందులతో కలిపి వాడుకోవచ్చును.

ప్రస్తుతం మార్కెట్లో విపరీతంగా లబిస్తున్న బయో మందులు వైరస్ తెగుళ్ళు, రసం పీల్చే పురుగులపై ఎటువంటి ప్రభావం ఉన్నట్లు నిర్ధారించలేదు. కావున ఈ బయో మందులను విచక్షణారహితంగా వాడరాదు.

సింథటిక్ పైరి త్రాయిడ్స్ వంటి పురుగు మందులను పిచికారి చేయరాదు.


ఇమిడాక్లోప్రిడ్ 17.8% ఎస్.ఎల్. 60 మి.లీ. లేదా సయాంట్రినిలిప్రోల్10.26 %ాణ ఏ 240 మి.లీ, లేదా థయోమిథాక్సమ్ 25% డబ్ల్యూ. జి. 40గ్రా. లేదా ఎసిటామిప్రిడ్ 20% ఎస్.సి. 60 గ్రా. లేదా డైయాఫెంథయురాన్ 50% భూ. 250 గ్రా. లేదా స్పైరోమెసిఫెన్ 22.9% ఎస్.సి. 200 మి.లీ. లేదా అఫిడోపైరొపెన్ ఏ 280 మి.లీ, లేదా ఫైరిప్రొక్సిపెన్ 10% ఇ.సి. 250 మి.లీ. లేదా పైరిప్రొక్సిఫెన్ 5% ం డైయాఫెంథయురాన్ 25% ఏ 500మి.లీ. ఎకరానికి చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు.

ఉద్యాన అధికారి ఎన్.సురేష్ గారులి మాట్లాడుతూ రైతులు ఎండు తెగులు, నల్ల తామర పురుగు మరియు వైరస్ తెగుళ్లు సకాలంలో గుర్తించి ఉద్యాన శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు సూచించిన మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన పరిశోధన స్థానం లామ్ ఫామ్ నుండి వచ్చిన సీనియర్ వ్యాధి శాస్త్రవేత్త శ్రీమతి టి. విజయలక్ష్మి గారు, ఉద్యాన అధికారి ఎన్. సురేష్ గారు, గ్రామ ఉద్యాన సహాయకులు యశోద లక్ష్మీ గారు, సుబ్బారావు గారు, మరియు మిరప సాగు చేయు రైతులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి అండగా నారా లోకేష్

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు బాపట్ల జిల్లా :** ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయంతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా ప్రమాదంలో మృతి చెందిన పార్టీ కార్యకర్త కుటుంబానికి ?5,00,000/- ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.బాపట్ల జిల్లా కొల్లూరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వల్లేపల్లి సదాశివకోటేశ్వర రావు ఇటీవల జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.ఈ నేపథ్యంలో టీడీపీ కార్యకర్తల ప్రమాద భీమా పథకం కింద అవసరమైన పత్రాలను సేకరించి, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు మరియు మాజీ మంత్రివర్యులు నక్కా ఆనంద బాబు కార్యాలయం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపించబడింది. పత్రాల పరిశీలన మరియు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తైన అనంతరం, వల్లేపల్లి సదాశివకోటేశ్వర రావు భార్య చంద్రవాణి కి ?5,00,000/- ఆర్థిక సహాయం మంజూరు చేసి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాజీ ముఖ్యమంత్రి



మరియు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి, అలాగే వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## రోటరీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

**మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖపట్నంలోని రామ్ నగర్‌లోని ఎలిగేంట్ హోటల్‌లో రోటరీ క్లబ్ గ్రేటర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. క్లబ్ ప్రెసిడెంట్ చింతా నేతాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆటపాటలతో పాటు మహిళల విజయ గాథలను పంచుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మిస్సెస్ ఏవీఎన్ కళాశాల ప్రిన్సిపల్ పి. కృష్ణకుమారి మాట్లాడుతూ, మగపిల్లలకు చిన్నప్పటి నుంచే మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించేలా తల్లులు దిశానిర్దేశం చేయాలని, అప్పుడే మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అడ్డుకట్ట వేయవచ్చని అభిప్రాయపడ్డారు.

క్రైమ్ కౌంటర్ ప్రకాశం

మంగళవారం 10 మార్చి 2026

# ఎమ్మెల్యే ఇంటూరి చొరవతో కదలిన సోషల్ వెల్ఫేర్ అధికారులు ఆర్ ఐ ఓ

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇటీవల తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ., జూనియర్ కళాశాలల మహిళల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన విషయం విధితమే, అక్కడి విద్యార్థినిలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు మెనూ సక్రమంగా హెచ్ డబ్ల్యూఓ. లు అమలు చేయడం లేదనే ఫిర్యాదు చేయడం తోబాటు, ఇరువురు హెచ్ డబ్ల్యు ఓ లు ఆయన ఆకస్మిక తనిఖీ సమయంలో వసతి గృహాలలో లేకపోవడం వంటి ఇత్యాది సమస్యలను ఎమ్మెల్యేకుప్రకాశం జిల్లా కలెక్టర్కు ఫోన్లో సమాచారం ఇవ్వగా, కలెక్టర్ సైతం వసతి గృహ సమస్యలపై తక్షణమే ఆరా తీయడం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రకాశం జిల్లా ఆర్ఐవో. (ప్రాంతీయ పర్యవేక్షణాధికారి). ఆంజనేయులు కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు మూడు గంటల పాటు ఆయన వసతి గృహాలను పరిశీలించి, విద్యార్థినిల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ ఓ.,ఆంజనేయులు హెచ్ డబ్ల్యుఓలతో మాట్లాడుతూ, వసతి గృహంలలో మెనూ సక్రమంగా పాటించాలని, విధి నిర్వహణలో అలక్ష్యం తగదని, సమయపాలన పాటించాలని వారికి సూచించారు.ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్ కూడా హెచ్ డబ్ల్యు ఓ లకు మెమోలు జారీ చేసి, వారి నుండి వివరణలు పొందినట్లు కందుకూరు ఏ ఎస్ డబ్ల్యూ ఓ. తోట లింగయ్య తెలిపారు. ఇకపై కళాశాల వసతి గృహాల్లో మెనూనుపాటించడం జరుగుతుందని, విద్యార్థినిలకు




ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని, ఎప్పటికప్పుడు మూమెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేసి, విద్యార్థినుల కదలికలను నమోదు చేయడం జరుగుతుందని, హెచ్ డబ్ల్యు ఓలు లిఖితపూర్వకంగా తెలిపినట్లుగా కందుకూరు ఏ ఎస్ డబ్ల్యూ ఓ. తోట లింగయ్య చెప్పారు.వసతి గృహాల్లో ఇద్దరు అదనపు వర్కర్లను కూడా తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. తాను రెండుసార్లు వసతి గృహాలను పరిశీలించి విద్యార్థినిలకు, హెచ్ డబ్ల్యు ఓ లకు ప్రత్యేకంగా సూచనలను చేసినట్లు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్ బుకింగ్.. కొత్త రూల్స్!



**క్రైమ్ కౌంటర్ న్యూస్....** గ్యాస్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో మార్పులు వచ్చాయి. ఇకపై ఒక సిలిండర్ డెలివరీ అయ్యాక.. రెండో దాని కోసం 21 రోజులు వేచి చూడాలి.అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల మార్చి 7 నుంచి సిలిండర్ ధర రూ.60 పెరిగింది. మరోవైపు బుకింగ్ చేసిన తర్వాత 24 గంటలలోపు వినియోగదారులకు సిలిండర్ డెలివరీ చేయాలని చమురు కంపెనీలు ఏజెన్సీలకు సూచించాయి. ఏడాదికి గరిష్టంగా 15 సిలిండర్ల (12 సబ్సిడీ) పరిమితి కొనసాగుతోంది.....





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** మండలం లోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరమునకు గాను ఆరు గ్రామపంచాయతీలు క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక కాబడినవి . ప్రతి 1000 మంది జనాభాలో కనీసం 30 నుండి 50 మందికి కళ్లే నమూనాలు సేకరించి పరీక్షలు చేయడం జరిగిందని అందులో ఒకరికి పాజిటివ్ లేనందున వాటి ఆధారంగా క్షయ రహిత పంచాయతీలుగా ఎంపిక కాబడినవని వాటి పరిశీలనలో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో పందలపాడు , జిల్లెల్లమూడి, నరిశెట్టి వారి పాలెం , విక్కిర్యాలపేట,బలిజ పాలెం తదితర గ్రామాలలో టీబి సూపర్వైజర్ల బృందం ఆయా గ్రామాలను సోమవారం సందర్శించి పరిశీలించారు . ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్వైజర్ కే.శివాజీ , ఎస్ . టి.ఎస్ కే. శ్రీమన్నారాయణ, హెల్త్ సూపర్వైజర్ , యం.శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ కె.వి.కిరణ్ కుమార్, శరత్ బాబు , పంచాయతీ సెక్రటరీలు , ఏఎన్ఎంలు , సిహెచ్ వోలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వతంత్ర సమర యోధులు




**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా....** కీ శే.ఓరుగంటి వెంకటరమణయ్య , వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్‌పై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:** స్వయంప్రతిపత్తి కలిగిన ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలోని సి.ఎస్.ఇ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం ఆధ్వర్యంలో "ఫ్యూచర్ ట్రెండ్స్ ఇన్ మెషిన్ లెర్నింగ్ అండ్ డేటా సైన్స్ -- డ్రివెన్ మోడలింగ్" అనే అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఇటీవల నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఇగ్నైట్ ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థకు చెందిన నిపుణులు రిసోర్స్ పర్సన్లుగా పాల్గొని మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ మరియు ఆధునిక డేటా ఆధారిత మోడలింగ్ విధానాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు డేటా సైన్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అధ్యాపకులు నిరంతరం తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఇలాంటి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలు బోధన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.
కళాశాల ప్రిన్సిపాల్ డా. సీహెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అధ్యాపకులు లోతైన అవగాహన పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులకు మెరుగైన మార్గదర్శకత్వం అందించగలరని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాల్గొన్న అధ్యాపకులు మెషిన్ లెర్నింగ్ డేటా సైన్స్ రంగాలలో తాజా సాంకేతిక ధోరణులపై సమగ్ర అవగాహన పొందడం సంతోషకరమని తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని సి.ఎస్.ఇ (ఏ.ఐ) విభాగాధిపతి డా. కె. సుబ్బా రెడ్డి కన్వీనర్‌గా నిర్వహించగా, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కె. శ్రీహరి మరియు ఎ. మధు కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుండి అధ్యాపకులు, అలాగే ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు పాల్గొని నిపుణుల ఉపన్యాసాలు, హ్యాండ్స్-ఆన్ సెషన్లు మరియు చర్చల ద్వారా తమ సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు.
ఈ కార్యక్రమం అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించేందుకు దోహదపడుతుందని వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు తెలిపారు.

## చేరెడ్డి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



**క్రైమ్ కౌంటర్ న్యూస్... మార్కాపురం జిల్లా...**మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ నందు చేరెడ్డి వీరనాగిరెడ్డి,పద్మంజలి గార్ల కుమారుడు వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన అమర్ నాద్ రెడ్డి,మౌనిక గార్లను ఆశీర్వదించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు , మరియు తదితరులు పాల్గొన్నారు...

# పదో తరగతి విద్యార్థుల హాల్‌టికెట్‌లో క్యూఆర్ కోడ్,,,,

**మార్చి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చింది. ఈ విద్యా సంవత్సరంలో ఎన్నో సరికొత్త నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల కోసం వంద రోజుల ప్రణాళిక, సెలవు రోజుల్లో కూడా మధ్యాహ్న భోజనం, పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులు ఇబ్బందిపడకుండా పరీక్షల మధ్య విరామం కూడా ప్రకటించింది ఈ విధానాన్ని గతేడాది నుంచి అమలు చేస్తున్నారు.టెన్త్ క్లాస్‌లో 100శాతం ఉత్తీర్ణత కోసం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తాజాగా పదో తరగతి విద్యార్థులకు జారీ చేసిన హాల్‌టికెట్ల విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు.. కొన్ని మార్పులు చేశారు. పరీక్షా కేంద్రం విషయంలో విద్యార్థులు ఇబ్బందిపడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వం ప్రస్తుతం పదో తరగతి విద్యార్థుల హాల్‌టికెట్‌లపై సరికొత్తగా క్యూఆర్ కోడ్‌ను ముద్రించిన సంగతి తెలిసిందే. ఆ క్యూఆర్ కోడ్‌ను స్మార్ట్ ఫోన్‌తో స్కాన్ చేస్తే చాలు ఎగ్జామ్ సెంటర్ వివరాలు తెలుసుకోవచ్చు. గతంలో పదో తరగతి విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని గుర్తించేందుకు ఇబ్బందిపడేవారు. అందుకే ఈ ఏడాది నుంచి హాల్‌టికెట్లను ప్రత్యేకంగా రూపొందించారు. హాల్‌టికెట్లపై పూర్తి సమాచారం ఉండేలా ప్లాన్ చేశారు. ఇప్పటికే హాల్‌టికెట్లను విడుదల చేసిన సంగతి తెలిసిందే. స్కూల్ టీచర్లు విద్యార్థులకు వీటిని డౌన్‌లోడ్ చేసి అందజేయనున్నారు. ఈసారి హాల్ టికెట్‌పై విద్యార్థి ఫొటో, కింద క్యూఆర్ కోడ్ ఉంటుంది. హాల్‌టికెట్ పైభాగంలో రోల్ నంబరుతో పాటుగా లీప్



యాప్, ఏపీ ప్రభుత్వ రాజముద్ర కూడా ఉంటుంది. అలాగే పరీక్ష కేంద్రం వివరాలు కూడా ఉంటాయి. ఎగ్జామ్ సెంటర్ క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించగా.. దానిని స్కాన్ చేస్తే పరీక్ష కేంద్రం పూర్తి సమాచారం తెలుసుకోవచ్చు. నగరాలు, పట్టణాలలో ఎగ్జామ్ సెంటర్ల విషయంలో ఇబ్బందులు ఉంటాయి.. అలాంటివారికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. క్యూఆర్ కోడ్ స్త?కన్ పరీక్షా కేంద్రాలకు ఈజీగా తెలుసుకుని త్వరగా చేరుకోవచ్చు. అంతేకాదు హాల్‌టికెట్‌పై పరీక్షలకు సంబంధించిన టైమింగ్స్ కూడా ఇచ్చారు. అంతేకాదు పదో తరగతి విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చు.. హాల్‌టికెట్ చూపిస్తే సరిపోతుంది.

# లడ్డూ తయారీకి నెయ్యి కొరత లేదు.. : టీటీడీ



**మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుమలలో నెయ్యి నిల్వలు తగ్గిపోయాయనే ప్రచారం అవాస్తవమని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) స్పష్టం చేసింది. శ్రీవారి లడ్డూ తయారీ కోసం కావాల్సినంత నెయ్యి నిల్వలు ఉన్నాయని టీటీడీ వెల్లడించింది. తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద నెయ్యి నిల్వలు సరిపడా లేవంటూ, లడ్డూ ప్రసాదాల తయారీలో అంతరాయం ఏర్పడుతోందంటూ సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారని టీటీడీ క్లారిటీ ఇచ్చింది. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం సరికాదని టీటీడీ పేర్కొంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కావాల్సిన నెయ్యి కొనుగోలు విధానం మూడంచెలుగా జరుగుతుందని టీటీడీ తెలిపింది. నెయ్యి సరఫరా కోసం ఒకే సంస్థ మీద ఆధారపడమని.. మూడు వేర్వేరు సంస్థల నుంచి నెయ్యి సరఫరా జరుగుతుందని టీటీడీ తెలిపింది. ప్రస్తుతం తిరుమల శ్రీవారి భక్తులకు పంపిణీ చేసేందుకు 7 లక్షల వరకూ లడ్డూ ప్రసాదాలు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించింది. వేసవి సెలవుల కారణంగా తిరుమలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించింది. టీటీడీ వద్ద నెయ్యి నిల్వలు లేవని, తిరుమల శ్రీవారి కైంకర్యాలు, లడ్డూ తయారీకి ఆంటకం కలుగుతోందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నమ్మవద్దని శ్రీవారి భక్తులను టీటీడీ కోరింది. మరోవైపు పుణె నుంచి తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ వైఎస్ఆర్ కడప జిల్లా కొండాపురం వద్ద బోల్తాపడింది. జమ్మలమడుగు పరిధిలోని కొండాపురం చిత్రావతి వంతెన వద్ద నెయ్యి ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ట్యాంకర్‌లోని నెయ్యి మొత్తం నేలపాలైంది. నెయ్యి ట్యాంకర్‌లో సుమారుగా 21వేల లీటర్ల నెయ్యి ఉండగా.. ప్రమాదం జరగటంతో కేవలం ఐదు వందల లీటర్ల నెయ్యి మాత్రమే ట్యాంకర్‌లో మిగిలింది. నెయ్యి ట్యాంకర్ బోల్తా పడిన విషయం తెలిసి స్థానికులు బిందెలు, బకెట్లతో ట్యాంకర్ మొత్తం ఖాళీ చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకునే సరికి 21వేల లీటర్లల కేవలం 500 లీటర్ల నెయ్యి మాత్రమే మిగిల్చినట్లు తెలిసింది. ఈ ఘటనలో ట్యాంకర్ డ్రైవర్, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు తిరుమలకు వస్తున్న నెయ్యి ట్యాంకర్ బోల్తా పడడం స్వామివారు కన్నెర్ర చేయడమేనంటూ సోషల్ మీడియాలో కొంతమంది పోస్టులు పెడుతున్నారు. తిరుమలలో నెయ్యి నిల్వలు తగ్గిపోయాయని.. ఇప్పటివరకు ఉన్న స్టాక్ రెండు రోజులకు మాత్రమే సరిపోతుందని.. అంత నిర్లక్ష్యంగా టీటీడీ ఉంటోందంటూ సోషల్ మీడియాలో పోస్టులు షేర్ చేశారు. ఈ నేపథ్యంలో లడ్డూ తయారీకి అవసరమైన నెయ్యి నిల్వలు తమ వద్ద ఉన్నాయని.. భక్తులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

# కెజిబివిప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ ,** పట్టణములోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ప్రవేశాలకు ఈ నెల 12 వ తేదీ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ స్వాతి గ తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 6 వ తరగతి కి 40 సీట్లు , 7 వ తరగతి కి 7 సీట్లు, 9 వ తరగతి కి 5 సీట్లు , 10 వ తరగతి లో 1 సీటు , ఇంటర్మీడియట్ ఎంపీసీగ్రూప్ కి ప్రథమ సంవత్సరం 40 సీట్లు , ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లో 17 సీట్లు ఖాళీ లు వున్నాయని తెలియజేశారు . ఏదయినా సమాచారం కొరకు 9666092091 అనే నంబర్ కి ఫోన్ చేయాలని కోరారు.

# రాజంపేటలో గంజాయి బ్యాచ్ వీరంగం.. హాస్టల్ యజమానిపై కర్రలతో దాడి!



**కడప, మార్చి 9:** కడప జిల్లా రాజంపేటలో గంజాయి ముఠా తీవ్ర కలకలం సృషించింది. స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు వీరంగం సృష్టించి, ఒక ప్రైవేట్ హాస్టల్ యజమానిని రోడ్డుపై తిప్పుతూ కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో సదరు వ్యక్తితో పాటు మరికొంతమంది గాయపడ్డట్టు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనకు గురిచేసింది.రాజంపేటలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజ్ సమీపంలో గిరి అనే వ్యక్తి ప్రైవేట్ హాస్టల్ నడుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే గంజాయి మత్తులో ఉన్న కొంతమంది యువకులు గిరిపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. విధిలో తిప్పుతూ.. గిరిని విచక్షణారహితంగా కొట్టారు. గంజాయి మత్తులో ఊగిపోతూ వారు చేసిన ఈ దాడిని చూసి స్థానికులు భయంతో వణికిపోయారు. ఈ దాడి గంజాయి మత్తులో జరిగినదే అయినా, దీని వెనుక వేరే కారణాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు ఈ ప్రాంతంలో మరో ప్రైవేట్ హాస్టల్ నడుపుతున్న వ్యక్తి, వ్యాపార శత్రుత్వంతోనే ఈ గంజాయి బ్యాచ్‌ని పంపి దాడి చేయించి ఉండొచ్చని బాధితుడు, స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రకాశం జిల్లా కలెక్టర్ , అధ్యక్షతన 6 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగింది.








**క్రైమ్ కౌంటర్ న్యూస్...** ప్రకాశం జిల్లా కలెక్టర్ , అధ్యక్షతన 6 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగింది. కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన దంపతులు ఈరోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ప్రక్రియ స్వీకరించడం జరిగింది. వీరందరూ కుడా పొలిసు శాఖ, బ్యాంకు , సాఫ్ట్వేర్, మరియు బిజినెస్ రంగాల్లో స్థిరపడియున్నారు. జిల్లా కలెక్టర్ పేరెంట్స్ తో మాట్లాడుతూ ఈ పిల్లలు మీకు దేవుడు ఇచ్చిన వరం. ఈ పిల్లలను మీ కడుపున పుట్టిన బిడ్డలగా భావించి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులకు దత్తత ఆర్డర్స్ ను ఇవ్వడం జరిగింది. . ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి శ్రీమతి యం. నాగమణి జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ పి. దినేష్ కుమార్, చైల్డ్ వెల్ఫేర్ సభ్యురాలు శ్రీమతి ఐ. నీలిమ వంశి లత మరియు శిశుగృహ సిబ్బంది పాల్గొన్నారు....

# రూ.294.20 కోట్లతో తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన



**అమరావతి, మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గానికి ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగానే.. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి.. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి రిటైనింగ్ వాల్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశారు. రూ.294.20 కోట్లతో వరద రక్షణ గోడ నిర్మాణం చేపట్టనున్నారు.. ఏడాది కాలంలోనే ఈ పనులకు సంబంధించి పరిపాలన అనుమతులు తీసుకొచ్చారు మంత్రి లోకేష్.. టెండర్ ప్రక్రియను కూడా పూర్తిచేశారు.. ఇవాళ శంకుస్థాపన పూర్తి చేశారు. ఈ రిటైనింగ్ వాల్‌ను భవిష్యత్‌లో కృష్ణానదికి భారీ వరదలు వచ్చినా ఇబ్బంది లేకుండా నిర్మిస్తారు. కృష్ణా నదిలో 15 లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని సైతం తట్టుకునేలా రిటైనింగ్ వాల్‌ను ప్లాన్ చేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువన 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు కృష్ణా నది కుడివైపు వరద రక్షణ గోడను నిర్మించనున్నారు. ఈ రిటైనింగ్ వాల్‌ను కేవలం మామూలు గోడగా నిర్మించడం లేదు.. అక్కడ భూమి లోపల 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి.. పైల్- రాఫ్ట్ సాంకేతికతతో నిర్మిస్తారు. నీళ్ల ఉధృతితో పాటుగా భూకంపాలను సైతం తట్టుకునెలా ఈ గోడను నిర్మించనున్నారు. ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తైతే తాడేపల్లి సమీపంలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీతో పాటూ పలు లోతట్టు ప్రాంతాలవారికి మేలు జరుగుతుందని చెబుతున్నారు. ఈ రిటైనింగ్ వాల్‌తో దాదాపు 50వేల మంది ప్రజలు వరద ప్రభావం లేకుండా ఇబ్బందులు తొలగిపోయాయి. అంతేకాదు ఈ రిటైనింగ్ వాల్ అమరావతిలోని పలు ప్రాంతాలు, నేషనల్ హైవే 65కు కూడా రక్షణగా నిలవనుంది. అలాగే మంగళగిరి నియోజకవర్గం నులకపేటలో కమ్యూనిటీ హాల్‌ను కూడా మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. తాడేపల్లిలోని నులకపేటలో కమ్యూనిటీ హాల్‌ను నూతనంగా నిర్మించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి కమ్యూనిటీ హాల్‌ను నిర్మించారు. వీటితో పాటుగా మంగళగిరి నియోజకవర్గంలో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు.

# తిరుపతి జిల్లాలో విషాదం..



**మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి: జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రావారి పాలెం మండలంలోని నెరబైలు అడవికి సమీపంలో వేటగాళ్లు వేసిన కరెంట్ ఉచ్చులో చిక్కి రెండు ఏనుగులు మృతిచెందాయి. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రావారి పాలెం మండలం నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లె ప్రాంతంలో వేటగాళ్లు అక్రమంగా కరెంట్ ఉచ్చులు వేశారు. అడవిలో నుంచి మేత కోసం పొలాల వైపు వచ్చిన రెండు గజరాజులు ఆ కరెంట్ ఉచ్చులో చిక్కి తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వేటగాళ్లు ఉద్దేశపూర్వకంగా కరెంట్ ఉచ్చు పెట్టడం వల్లనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# కుటుంబంలో ఐదారుగురుంటే ట్రిపుల్ బెడ్రూమ్ ఇల్లు




**గుంటూరు, మార్చి 09 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** “పెద్ద కుటుంబమే మనకు రక్ష. ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల్లో పెద్ద కుటుంబాలకే ప్రాధాన్యం ఇస్తాం. ఇంట్లో ఐదారుగురు ఉంటే ట్రిపుల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి ఇస్తాం. అవసరమైతే పెన్షన్ కూడా ఒకటిగా ఎక్కువగా ఇస్తాం. ఇంట్లో పది మంది ఉంటే 60 కేజీల వరకూ రేషన్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం” అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతిలోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దాదాపు 10 వేల మంది మహిళలు పాల్గొన్న ఈ వేడుకల్లో ఏర్పాటు చేసిన ర్యాంపుపై నడుస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి అభివాదం చేశారు. అనంతరం చిన్నారులు షర్మిల, మహిమలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ‘ఒక కుటుంబం- ఒక వ్యాపారవేత్త’ కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన పలు ఏవీలను సభలో ప్రదర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు సాధించిన స్ఫూర్తిదాయక విజయగాథలను వివరించారు. సీఎం సహా సభలో పాల్గొన్న పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఏవీలను వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. “స్త్రీలను గౌరవించి, పూజించిన చోట సంపదకు లోటుండదు. దేశంలోనే మొదటిసారిగా మహిళలకు న్యాయం చేసింది ఎన్టీఆరే. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించి దేశానికే మార్గనిర్దేశం చేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. ఇప్పుడు నేను, మిత్రుడు పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నాం. ఇప్పటికే స్థానిక సంస్థల్లో మహిళల ప్రాధాన్యం 50 శాతానికి పెరిగింది. మోదీ నేతృత్వంలో త్వరలో చట్టసభల్లో కూడా 33 శాతం రిజర్వేషన్ అమల్లోకి రాబోతోంది” అని తెలిపారు. ఇంకా ఏం చెప్పారంటే..

క్రైమ్ కౌంటర్
కృష్ణా

# వీల్ చైర్ నుంచి వీర యాత్ర

**సైకిల్‌తో రావి రమేశ్ విజయ యాత్ర**
**66 ఏళ్ల వయసులోనూ అద్భుతం**
**జీవితాంతం వీల్ చైర్‌లోనే.. అంటూ వైద్యుల స్పష్టం**
**మూడు సర్జరీలు జరిగినా మొక్కవోని దీక్షతో ముందుకు..**
**సైకిల్‌తో సమాజానికి సవాల్**
**దేశాన్ని చుట్టేసిన దృఢ సంకల్పం**
**యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న రమేశ్**




**మార్చి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ: ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకునేందుకు సైకిల్‌ను ఎంచుకున్నారు. క్రమక్రమంగా అదే సైకిల్ తన జీవితంలో భాగమైపోయింది. నేడు సైకిల్‌తోనే దేశాన్ని చుట్టేస్తున్నారు. మానసిక స్థిరత్వం ఉంటే శారీరక దృఢత్వం సాధించి, వైకల్యాలను అధిగమించ వచ్చని నిరూపించారు. నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు రావి రమేశ్.

విజయవాడలో స్థిర పడిన రావి రమేశ్ బాబు సొంత ఊరు కృష్ణాజిల్లా మోపిదేవి మండలం రావి వారి పాలెం గ్రామం. 2010లో తన 50వ ఏట జరిగిన ప్రమాదంలో రెండు సార్లు మోకాళ్ల సర్జరీ జరిగింది. ఆ తరువాత కొన్నాళ్లకు వెన్నుముక సర్జరీ సైతం చేశారు. దీంతో రావి రమేశ్ నడవలేని స్థితిలోకి వెళ్లారు. బతికినన్నాళ్లు వీల్ చైర్‌లోనే ఉండాలని ఆయనకు వైద్యులు సూచించారు. అదే సమయంలో తనను పరామర్శించేందుకు స్నేహితుడు వచ్చారు. అతడు తనకు హేల్ ది బాడీ హీల్ ది మైండ్ అనే పుస్తకాన్ని ఇచ్చారు. ఆ పుస్తకం రమేశ్‌ను ఎంతగానో ఉత్తేజపరిచింది. మానసిక స్థితిని దృఢంగా మార్చుకున్నారు.ఏదో ఒక యాభై ఏళ్ల వయసులో రెండు సార్లు మోకాళ్ల సర్జరీ.. ఒక సారి వెన్నుముక సర్జరీ జరిగితే ఎవరైనా ఏం చేస్తారు?. యూరిన్ పైప్ తొడుక్కుని, జీవితాంతం వీల్ చైర్‌లోనే ఉండాలని వైద్యులు సైతం చేసే సూచన సహజంగానే ప్రతి ఒక్కరినీ కుంగదీస్తుంది.! " జీవితం ఇంకా అయిపోయిందనే భావన మనసును చుట్టేసి నిరాశ, నిస్పృహల్లోకి నెట్టేస్తాయి.! కానీ అలాంటి దుర్భరమైన పరిస్థితులను తన ధృడ సంకల్పంతో ఓడించిన ధీరుడు.. రావి రమేశ్.

ఆధారం పట్టుకుని ఆడుగులో అడుగేయడం మొదలెట్టారు. ఆరు నెలల గడిచే సరిగా నడకలో వేగం పెరిగింది. తన శరీరాన్ని పూర్తిగా తన అదుపులోకి తెచ్చుకున్నారు. ఇంకా ఎక్కువ నడవాలని నిశ్చయించుకున్నారు. కొన్నాళ్ల తరువాత 40 కిలోమీటర్లు ఆగకుండా నడిచారు. నాలుగేళ్లలో శరీరాన్ని దృఢంగా మార్చుకుని విజయవాడ నుంచి తిరుపతికి కాలినడకన వెళ్లారు. తన సొంతూరుకు వెళ్లిన ప్పుడు.. 70, 80 ఏళ్ల వయసులోని అక్కడి వారు ఆరోగ్యంగా ఉ ండటానికి కారణం, వారు సైకిల్ తొక్కడమేనని గ్రహించారు. వెంటనే తాను సైకిల్ ఎక్కారు.

66 ఏళ్ల వయసులోనూ అద్భుతాలు..

ప్రస్తుతం రమేశ్ వయసు 66 ఏళ్లు. తనను తాను దృఢంగా మార్చుకోవడానికి ఎంచుకున్న సైకిల్ నేడు ఆయన జీవితంలో భాగమైంది. సైకిల్‌పై దేశం మొత్తం చుట్టేయ్యాలంటే బృందంలో చేరాలనే ఉద్దేశంతో యూత్ హాస్టల్స్‌ను సంప్రదించారు. అయితే వయసు పెద్దది కావడంతో.. వారు తిరస్కరించారు. పట్టుదల వదలకుండా డాక్టర్ నుంచి ఫిటినెస్ సర్టిఫికేట్ తీసుకుని కుర్రాళ్లతో పోటీపడుతున్నారు.

ఫ్రాన్ చెందిన ఆడాక్స్ క్లబ్ నిర్వహించే ఫ్రెంచీ పోటీల్లో పాల్గొని విజయం దిశగా రావి రమేశ్ దూసుకెళ్తున్నారు. విజయవాడ –హైదరాబాద్ – విజయవాడ 600 కిలోమీటర్లు, తిరుచ్చి– రామేశ్వరం (ధనుష్కోటి) 600 కిలోమీటర్లు, మనాలి – లబ్లాక్ 500 కిలోమీటర్లు, హైదరాబాద్ – చీరాల 360 కిలోమీటర్లు, తాజాగా కరీంనగర్ – గోదావరిఖని – హైదరాబాద్– కరీంనగర్ 400 కిలోమీటర్లు పూర్తి చేశారు. దీనితో పాటు కేరళ, గోవా రాష్ట్రాలను తన సైకిల్‌తో చుట్టేశారు.

20,700 అడుగుల ఎత్తులోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను ట్రెక్ చేశారు. ఇప్పటికీ ప్రతి రోజూ 40 నుంచి 60 కిలోమీటర్లు సైకిల్ సవారీ చేస్తారు. రానున్న రోజుల్లో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4 వేల కిలోమీటర్ల సైకిల్ యాత్ర చేయాలనే సంకల్పంతో ఉన్నారు. ఇప్పటి వరకు చేసిన కొన్ని యాత్రలకు గానూ సూపర్ రాండోనర్ అవార్డును రావి రమేశ్ అందుకున్నారు.

సంప్రదాయాలు తెలుసుకుంటూ..

వేగంగా నడిచే లారీలు, ట్రావెల్స్ బస్సులు, ట్రక్కులు, గాలి, మంచు, ఎండ, వాన, భయంకరమైన అడవులు, దారి దోపిడిదారులు, రహదారుల ఎత్తు పల్లాలు, సైకిల్ సవారీకి ప్రతికూల పరిస్థితులు ఉంటాయి. అయితే ప్రాంతాల జీవ వైవిద్యాలు, ప్రజా జీవన శైలి తెలుసుకుంటూ, అందమైన ప్రకృతి ఒడిలో ఆనందంగా ముందుకు సాగడం మనసుకు ఉల్లాసాన్ని ఇస్తుందని రమేశ్ అంటున్నారు. ధైర్యం, పట్టుదల ఉంటే కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి పొందవచ్చుననేది రమేశ్ వీరగాథ నేటి తరానికి బోధిస్తుంది.


# రైతు భూమిని కాజేస్తారా.. బుగ్గనపై సీఎం చంద్రబాబు ధ్వజం

**నంద్యాల,మార్చి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు (సోమవారం) డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజులో పర్యటించారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. ఈ క్రమంలో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన భూమిని ఆక్రమించారని సీఎం చంద్రబాబుకు ఓ రైతు ఫిర్యాదు చేశారు. విచారించి సమస్య పరిష్కరించాలని ఆర్డీవోను సీఎం ఆదేశించారు. భూ ఆక్రమణ వాస్తవమని తేలితే ఆక్రమణ దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఓ రైతు భూమిని బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తన అనుచరుల పేరుతో మార్చడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఏపీలో మొత్తం 3.40 లక్షల ఎకరాలు ఉందని ప్రస్తావించారు. ఇష్టారాజ్యంగా భూముల తారుమారు..

అందులో 1.95లక్షల ఎకరాలు 22ఏ కింద పెట్టారని సీఎం చంద్రబాబు తెలిపారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ కింద లక్షల ఎకరాల భూములను అధికారుల ప్రమేయం లేకుండానే ఇష్టారాజ్యంగా తారుమారు చేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు పాన్యంలో పాస్ బుక్‌ను చించేసి ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేస్తానని తాను హామీ ఇచ్చానని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశానని తెలిపారు. గతంలో తాను రెవెన్యూ మంత్రిగా పని చేశానని.. రెవెన్యూ సమస్యలు, చట్టాలపై పూర్తిగా అవగాహన ఉందని స్పష్టం చేశారు. భూములు ట్యాంపరింగ్ జరగకుండా డిజిటల్ పాస్ బుక్‌లు ఇస్తున్నామని వెల్లడించారు. పట్టాదారు పాస్ పుస్తకాల ప్రింటింగ్‌కు అయ్యే ఖర్చు మొత్తం తమ ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. నూటికి నూరు శాతం డిసెంబర్ నాటికి భూ సమస్యలు పరిష్కారిస్తామని మాటిచ్చారు. అనుభవంలో ఉన్న రైతులకు నెలలోపు పట్టాదారు పాస్ పుస్తకాలను ఇస్తామని చెప్పుకొచ్చారు. ఎవ్వరికీ డబ్బులు ఇవ్వకుండా అరగంటలో రిజిస్ట్రేషన్ చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కుటుంబానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి..

రేషన్ పింఛన్ కోసం కుటుంబాలు విడిపోతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రానున్న రోజుల్లో ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తాము ఆలోచిస్తున్నామని వ్యాఖ్యానించారు. పిల్లల బాధ్యత భార్య, భర్తలదేనని చెప్పుకొచ్చారు. ఆడవారితో పాటు మగవారికి కూడా రెండు నెలలు సెలవులు



ఇస్తానని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ 50 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఆర్ అండ్ బీ రోడ్లన్నీ గుంతలు లేకుండా చేశామన్నారు. పంచాయతీ రోడ్లపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో చర్చించానని తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడలో డ్రోన్ సిటీతో పాటు అనేక పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

పరిశ్రమల ద్వారా భారీగా ఉద్యోగాలు..

పరిశ్రమల ద్వారా భారీగా ఉద్యోగాలు కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఐదేళ్లు కరెంట్ చార్జీలు పెంచనని స్పష్టం చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్నామని తెలిపారు. చదువు రాని వాళ్ల కోసం రానున్న రోజుల్లో మాట్లాడే మాటలను టెక్స్ట్‌గా కన్వర్ట్ చేసి సొల్యూషన్ చూపిస్తామని చెప్పుకొచ్చారు. గుజరాత్‌లో చాలా ఏళ్ల నుంచి ఒకే ప్రభుత్వం కొనసాగుతోందని.. ఏపీలో కూడా అలాగే ఉండాలని ఆకాంక్షించారు. కొత్త వ్యక్తుల మాటలు నమ్మితే మళ్లీ మోసపోతారని అన్నారు. నాడు జన్మభూమి తెచ్చానని.. నేడు 1020 తీసుకొచ్చానని తెలిపారు. ధనవంతులు కింద పేదలను దత్తత తీసుకొని ఆర్థికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

కొత్త బురుజుకు సీఎం వరాల జల్లు..

కొత్త బురుజు గ్రామానికి సీఎం చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. జేజేవైఎమ్ కింద కొత్త బురుజు గ్రామంలో ప్రతి ఇంటికి కొల్లాయిల ద్వారా తాగునీరు అందిస్తామని మాటిచ్చారు. కొత్త బురుజులో 50 మందికి ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. డోన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

# భవిష్యత్తులోనూ తప్పులు జరగకుండా పాస్ పుస్తకాలు: సీఎం



**అమరావతి, మార్చి 09 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేశామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. నంద్యాల కొత్తబురుజులో రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్ది, ఇప్పుడు కోడ్తో పారదర్శకంగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.





**ఏలూరు జిల్లా ముదినేపల్లి::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::::** మండల ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాను సారం ఇంటిపన్నులు,నీటి పన్నులు చెల్లించాలని కోరిన ఏం.పీ.డీ.ఓ. ముదినేపల్లి మండలంలోని 32 గ్రామాల ప్రజలు తమ,తమ ఇంటిపన్నులు,నీటి కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి తగు రసీదులు పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారిచేసిందని,మీ,మీ పేరులు గల ప్రతి ఒక్క ఇంటి యజమాని విధిగా పన్నులు చెల్లించాలని,పాతబకాయలు ఉన్నయడల వాటినికూడా చెల్లించి తమ,తమ గ్రామంలో ని అధికారులుకి చెల్లించి,తగు రసీదుబిల్లులు తీసుకోవాలని,ప్రతి ఒక్కరూ గ్రామ అధికారులకు సహకరించాలని కోరుతున్నానని, ఏం.పి.డీ.ఓ.వై.రామకృష్ణ పత్రికా ముఖముగా తెలియచేసారు

# చంద్రన్న పిలుపు మేరకు బయలుదేరిన మహిళా మణులు



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి** చంద్రన్న పిలుపు మేరకు బయలుదేరిన మహిళా మణులు ముదినేపల్లి తెలుగుదేశం పార్టీ మాజీ మండలాధ్యక్షుడు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి ఆధ్వర్యములో ముదినేపల్లి మండల డ్వాక్రా సంఘ సీ.సీ. సత్యవర్ధన్ అధ్యక్షతన మండలంలోని డ్వాక్రా సంఘాల మహిళలు మహిళా దినోత్సవం సందర్భంగా సీ.ఏం.చంద్రబాబు పిలుపు మేరకు అమరావతి కి బయలుదేరి వెళ్లుతున్నారని, చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి మహిళలకు శుభాకాంక్షలు తెలియచేసి వారికి ప్రయాణం సందర్భంగా పళ్ళు,కూల్ డ్రింక్స్, స్వీట్స్‌డహాట్స్ ప్యాకెట్లు అందించి, జండా వూపి ప్రయాణం చేస్తున్న మహిళ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేసారు కార్యక్రమం ప్రారంభించారు .ఈ కార్యక్రమం లో శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి దేవస్థానం చైర్మన్ బొంగు రవి,ఎన్.డీ.ఏ. నాయకులు కార్యకర్తలు,గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈడీ విచారణకు కృష్ణమోహన్ రెడ్డి.



**అమరావతి/హైదరాబాద్, మార్చి 9:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, వెంకటేశ్ నాయుడుతో పాటు మరికొంత మందికి నోటీసులు జారీ చేశారు. దీంతో ఈరోజు వారంతా ఈడీ ముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరయ్యారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని ఈడీ విచారించింది. దాదాపు గంటన్నరగా ఆయనను ఈడీ అధికారులు విచారించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, పాన్ కార్డ్స్, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాల పత్రాలను ఈడీకి అందజేశారు కృష్ణమోహన్ రెడ్డి. ఎప్పుడు విచారణకు ఆదేశించినా అందుబాటులో ఉండాలని ఈడీ ఆదేశించింది. ఈడీ విచారణ ముగిసిన తర్వాత కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కృష్ణమోహన్ రెడ్డిని ఏబీఎన్ ప్రతినిధి ప్రశ్నించారు. ఈడీ అధికారులు ఎలాంటి ప్రశ్నలు వేశారో చెప్పాలని కోరారు. అయితే, ఏబీఎన్ ప్రతినిధి ప్రశ్నలకు కృష్ణమోహన్ రెడ్డి నీళు నమిలారు. 'ఈడీ విచారణకు నేను సహకరిస్తున్నాను. ఈడీ అడిగిన డాక్యుమెంట్లు అన్ని అందజేశాను. నన్ను అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాను' అని మాత్రమే చెప్పారు. ఏబీఎన్ మైక్‌ను చూసి అక్కడి నుంచి పరుగులు తీశారు. ఏబీఎన్ ప్రతినిధికి సమాధానం చెప్పలేక రోడ్డుపై వెళ్తున్న ఓ ఆటోను అడ్డగించి అందులో ఎక్కి కృష్ణమోహన్ రెడ్డి వెళ్లిపోయారు.



# ఆత్మహ్యాత చేసుకునే పరిస్థితిలో ఉంటే పిలిచి 50లక్షలు ఇచ్చాడు..

నటుడు రాజా రవీంద్ర.. గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎన్నో సినిమాల్లో విలన్ పాత్రలో , సహాయక పాత్రల్లో నటించి మెప్పించారు. రాజా రవీంద్ర ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం, సినీ ప్రయాణం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే సినిమా ఇండస్ట్రీలో తనకు సన్నిహితుల గురించి.. వారు చేసిన సాయం గురించి చెప్పుకొచ్చారు. రాజా రవీద్ర మాట్లాడుతూ..తన పెద్ద కుమార్తె వివాహం సందర్భంగా ప్రకాష్ రాజ్ చేసిన ఆర్థిక సహాయం గురించి ప్రస్తావించారు. ఆ సమయంలో తాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని, ప్రకాష్ రాజ్ స్వయంగా అడిగి, డబ్బు అవసరమా అని తెలుసుకుని, అడగకుండానే సహాయం అందించారని రవీంద్ర తెలిపారు. ఈ సహాయాన్ని ఇప్పటివరకు తిరిగి చెల్లించలేదని, ప్రకాష్ రాజ్ తన జీవితంలో చూసిన అద్భుతమైన వ్యక్తులలో ఒకరని ఆయన అభివర్ణించారు.

ప్రకాష్ రాజ్ దాతృత్వం కేవలం రాజా రవీంద్రకు మాత్రమే పరిమితం కాలేదు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఒక కళాకారుడికి ప్రకాష్ రాజ్ యాభై లక్షల రూపాయలు సహాయం చేశారని, ఆ మొత్తాన్ని తిరిగి ఆశించలేదని రవీంద్ర వివరించారు. మానవ సంబంధాలకు, విలువలకు డబ్బు కంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే వ్యక్తిగా ప్రకాష్ రాజ్ అని పేర్కొన్నారు. ప్రకాష్ రాజ్ కు పది ఎకరాల సేంద్రియ వ్యవసాయ క్షేత్రం ఉందని, అక్కడ ఆయన నివసించే విధానం అసాధారణంగా ఉంటుందని తెలిపారు. చెన్నై, బెంగళూరు సమీపంలోని చిక్‌మంగళూరు వంటి ప్రాంతాలలో ఆయన ప్రకృతికి అత్యంత దగ్గరగా జీవిస్తారని, ఒక గ్రామాన్ని దత్తత తీసుకుని పాఠశాలలు, రహదారులు, నీటి ట్యాంకులు నిర్మించి అభివృద్ధి చేశారని వెల్లడించారు. సినిమా అనేది ఆయన జీవితంలో ఒక చిన్న భాగం మాత్రమేనని, సమాజం కోసం ఏదో చేయాలనే తీవ్రమైన తపన ఆయనలో ఉందని రవీంద్ర అన్నారు.

రాజా రవీంద్ర తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న సవాళ్లను కూడా పంచుకున్నారు. హీరోగా చేసిన సినిమా విడుదల కాక, ఆర్థికంగా ఇబ్బందులు పడినప్పుడు టీవీ రంగంలోకి ప్రవేశించాల్సి వచ్చిందని తెలిపారు. ఒరవకల్ సుమన్ సహాయంతో "అందం" సీరియల్‌లో అవకాశాన్ని పొందారు. అలాగే పరిచూరి బ్రదర్స్ తన కెరీర్‌లో నిలదొక్కుకోవడానికి చాలా సహాయపడ్డారని, వారి రచనల్లో తనకు మంచి పాత్రలు లభించాయని చెప్పారు. ప్రకాష్ రాజ్ తో పాటు బెల్లంకొండ సురేష్, నలమలపు బుజ్జి వంటి వారు కూడా తనకు అవసరమైన సమయంలో సహాయం అందించారని, వీరికి తాను ఏ రకంగానూ ఉపయోగపడలేదని, అయినా తమకు సహాయం చేశారని రాజా రవీంద్ర గుర్తుచేసుకున్నారు. బయటి వ్యక్తుల మాటల ఆధారంగా ఒకరిని అంచనా వేయకుండా, మానవత్వం మరియు నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఈ ఇంటర్వ్యూ ద్వారా సందేశం ఇచ్చారు.





# బీట్‌రూట్ రైతా.. వేసవి కోసం సూపర్ కూల్ డిలైట్..!

నేటి బిజీ జీవితం మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పని భారం, కుటుంబ బాధ్యతలు, ఆఫీస్ ఒత్తిడి.. ఇవన్నింటితో మనం మన ఆరోగ్యాన్ని పట్టించుకోవడం తగ్గుతుంది. ఫలితంగా, అనేక వ్యాధులు ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీట్‌రూట్ మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బీట్‌రూట్ తినడం వల్ల లభించే ప్రయోజనాలు పొందవచ్చు. ప్రతిరోజూ బీట్‌రూట్‌ను మీ ఆహారంలో చేర్చడం రక్తపోటు, చర్మం, శక్తి స్థాయిలు, హిమోగ్లోబిన్ పెంపు వంటి అనేక ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. చిన్న మార్పులతో దీన్ని రుచికరంగా, ఆస్వాదకరంగా చేయవచ్చు.

బీట్ రూట్ ఆరోగ్య ప్రయోజనాలు

రక్తపోటు నియంత్రణ – బీట్‌రూట్ రసంలో ఉన్న నైట్రేట్‌లు రక్తనాళాలను విస్తరించడంలో సహాయపడతాయి.

హిమోగ్లోబిన్ పెంపు – బీట్‌రూట్‌లో ఫోలేట్, ఐరన్ వంటి పోషకాలు రక్తంలో హిమోగ్లోబిన్ పెంచుతాయి.

శక్తి, తలనొప్పి తగ్గింపు – ప్రతిరోజూ బీట్‌రూట్ తినడం శక్తిని పెంచి అలసట, బలహీనతను తగ్గిస్తుంది.

చర్మం ఆరోగ్యం – యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరుస్తూ, ఆరోగ్యకరంగా ఉంచుతాయి.

విష పదార్థాల తొలగింపు – బీట్‌రూట్ రసం రక్తంలోని విష పదార్థాలను శుభ్రం చేస్తుంది.

బీట్‌రూట్‌ను వేరే విధాలుగా తినడం:

నేరుగా తినకపోయినా తురుమిన బీట్‌రూట్‌లో పెరుగు, మసాలా దినుసులు వేసి బీట్‌రూట్ రైతాగా తినవచ్చు. ఇది అల్పాహారంగా లేదా భోజనంలో చేర్చుకోవచ్చు. బీట్‌రూట్ రసం తాగడానికి ఇష్టపడని వారు కొంచెం అల్లం, నీరు, నిమ్మరసం కలిపి తాగవచ్చు.

ఆరోగ్య సమస్యలూ దూరం

బీట్‌రూట్ సూపర్‌ఫుడ్.. ఎందుకంటే ఇది చాలా పోషకాలు కలిగి ఉంటుంది.

వేసవిలో బీట్‌రూట్ రసం తాగడం మరింత ప్రయోజనకరం.

అన్ని వయసుల వారు దీన్ని సురక్షితంగా తినవచ్చు.

సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రతిరోజూ బీట్‌రూట్‌ను మీ ఆహారంలో చేర్చడం రక్తపోటు, చర్మం, శక్తి స్థాయిలు, హిమోగ్లోబిన్ పెంపు వంటి అనేక ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది.

మీకిష్టమైన చిన్న మార్పులతో దీన్ని మరింత రుచికరంగా, ఆస్వాదకరంగా చేయవచ్చు.



# జలుబు, దగ్గుతో బాధపడేవాళ్లు అరటిపండ్లు తింటే ఏమవుతుందో తెలుసా?

అరటిపండ్లు సాధారణంగా అన్ని సీజన్లలో లభిస్తాయి. అయితే దగ్గు, జలుబు ఉన్నవారు అరటిపండ్లు తినకూడదని చాలా మంది అనుకుంటారు. ఎందుకంటే ఇవి చల్లని స్వభావం కలిగి ఉంటాయి. దీంతో శరీరంలో శ్లేష్మాన్ని పెంచుతాయి. కానీ ఇది నిజమేనా? అనే సందేహం కూడా లేకపోలేదు. దీని గురించి వైద్యులు ఏమి చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం. డాక్టర్ దీపక్ సుమన్ ప్రకారం అరటిపండ్లు విటమిన్ దీ6 మాత్రమే కాకుండా మంచి మొత్తంలో పొటాషియం కూడా కలిగి ఉంటాయి. ఇది శరీరానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండ్లు తినడం వల్ల జలుబు వస్తుందని, జలుబు సమస్యలు తీవ్రమవుతాయని అనడానికి ఎటువంటి ఆధారాలు లేవు. దగ్గు సమస్య ఉంటే అరటిపండ్లు తినడం వల్ల కఫం పెరుగుతుందనేది కూడా నిజం కాదు. అలాగే అరటిపండ్లు దగ్గు, జలుబును నేరుగా తీవ్రతరం చేయవు. అయితే మలబద్ధకం సమస్యలు ఉన్నవారు మాత్రమే అరటిపండ్లు తినకుండా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. అలాగే జలుబు, దగ్గు సమస్యలు ఉన్నవారు రాత్రి సమయాల్లో అరటి పండ్లు తీసుకోకపోవడమే మంచిది,

అరటిపండు ఎవరికి మంచిది కాదు?

కఫం పెరిగిన వారికి

అలెర్జీ రినిటిస్ రోగులు గొంతు ఇన్ఫెక్షన్లు లేదా టాన్సిల్ సమస్యలు ఉన్నవారికి మంచిది కాదు. ముఖ్యంగా అరటిపండ్లను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల శరీరం ఐరన్‌ను గ్రహించే సామర్థ్యం తగ్గుతుంది. దీంతో శరీరం మొత్తం శక్తి స్థాయిలు కూడా తగ్గుతాయి. రోగనిరోధక శక్తి కూడా తగ్గుతుంది. అలాగే అరటిపండులో క్యాలరీలు తక్కువగా ఉన్నప్పటికీ దీనిని తిన్న కొన్ని నిమిషాలకే ఆకలి పెరుగుతుంది. దీని వల్ల మనం అతిగా తినే అవకాశం కూడా ఉంది. తద్వారా శరీర బరువు కూడా పెరిగే అవకాశం ఉంది. అరటిపండులోని అధిక ఫైబర్ కొందరిలో కడుపు నొప్పికి కారణమవుతుంది. ఫైబర్ సాధారణ మోతాదులో తీసుకోవడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది. సున్నితమైన జీర్ణాశయం ఉన్న వారు ఖాళీ కడుపుతో అరటిపండును తీసుకోకపోవడమే మంచిది. అందుకే అరటిపండును తీసుకోవాలా వద్దా అనే అంశాన్ని శరీర తత్వాన్ని బట్టి నిర్ణయించుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు

# వరల్డ్ కప్ ప్రైజ్ మనీ లిస్ట్ వచ్చేసింది..

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం సాక్షిగా ఆదివారం టీమిండియా సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి, వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్ 2026 కైవసం చేసుకుని భారత్ చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయంతో ఐసీసీ ప్రకటించిన భారీ ప్రైజ్ మనీ టీమిండియా ఖాతాలో చేరింది. అయితే కేవలం భారత్, న్యూజిలాండ్ మాత్రమే కాదు.. ఈ మెగా టోర్నీలో పాల్గొన్న ప్రతి జట్టుపై ఐసీసీ కాసుల వర్షం కురిపించింది. మొత్తం రూ.120 కోట్ల భారీ ప్రైజ్ పూల్‌ను ఐసీసీ ఎలా పంపిణీ చేసిందో వివరంగా తెలుసుకుందాం.

విజేత భారత్‌కు భారీ నజరానా.. కివీస్‌కు సగం

ప్రపంచ విజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ 3 మిలియన్ అమెరికన్ డాలర్లను బహుమతిగా ఇచ్చింది. మన భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ.27.48 కోట్లు. గత వరల్డ్ కప్‌తో పోలిస్తే ఈసారి ప్రైజ్ మనీ దాదాపు రూ.4 కోట్లు పెరగడం విశేషం. ఇక రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు దాదాపు రూ.14.65 కోట్లు దక్కాయి. ఫైనల్లో ఓడినప్పటికీ, టోర్నీ ఆద్యంతం అద్భుతంగా ఆడినందుకు కివీస్‌కు ఈ భారీ మొత్తం లభించింది.

సెమీ ఫైనలిస్టులు, సూపర్-8 జట్లకు ఎంతంటే?

సెమీ ఫైనల్ వరకు వచ్చి తృటిలో ఫైనల్ చేరలేకపోయిన ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్లకు ఐసీసీ తలా రూ.7.24 కోట్లు అందజేసింది. ఇక సూపర్ 8 దశకు చేరుకుని వెనుదిరిగిన జట్లు కూడా తక్కువ ఏమీ సంపాదించలేదు. పాకిస్థాన్, జింబాబ్వే, శ్రీలంక, వెస్టిండీస్ జట్లకు ఒక్కో జట్టుకు రూ.3.48 కోట్లు చొప్పున ప్రైజ్ మనీ దక్కింది. అంటే టోర్నీలో ఎంత ముందుకు వెళ్తే అంత ఎక్కువ డబ్బులు జట్లకు అందాయన్నమాట.

గ్రూప్ స్టేజ్ జట్లకు కూడా కోట్ల పంట

ఈ టోర్నీలో కనీసం గ్రూప్ స్టేజ్ దాటలేకపోయిన జట్లు కూడా ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లలేదు. ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్, కెనడా, యూఏఈ, యూఎస్‌ఏ, నెదర్లాండ్స్, స్కాట్లాండ్, నేపాల్, ఐర్లాండ్, ఇటలీ, ఒమన్, నమీబియా.. ఇలా మొత్తం 12 జట్లకు ఐసీసీ ఒక్కో జట్టుకు రూ.2.29 కోట్లు పంపిణీ చేసింది. ఆస్ట్రేలియా లాంటి దిగ్గజ జట్టు గ్రూప్ స్టేజ్‌లోనే వెనుదిరగడం అందరినీ ఆశ్చర్యపరిచినప్పటికీ, వారికి కూడా ఐసీసీ తగిన నజరానాను అందించింది.

మొత్తానికి 2026 టీ20 వరల్డ్ కప్ కేవలం ఆట పరంగానే కాదు, ఆదాయం పరంగా కూడా జట్లకు మంచి లాభాలను తెచ్చిపెట్టింది. ముఖ్యంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇప్పటికే ప్లేయర్లకు అదనపు బోనస్‌లు ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ గెలుపుతో భారత్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా మరోసారి మారుమోగిపోయాయి.



# వరల్డ్ కప్ గెలిచాం.

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం (మార్చి 8) టీమిండియా సరికొత్త చరిత్ర సృష్టించింది. న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి, భారత్ మూడోసారి టీ20 ప్రపంచ విజేతగా నిలిచింది. ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మల తర్వాత ఈ ఘనత సాధించిన మూడో భారత కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ రికార్డుల్లోకెక్కాడు. అయితే, ప్రపంచకప్ గెలిచిన ఆనందంలో మునిగిపోకుండా, స్కై తన తదుపరి లక్ష్యాన్ని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. టీమిండియా తదుపరి గురి ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించడమేనని సూర్య స్పష్టం చేశాడు.

వరల్డ్ కప్ గెలిచిన అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ విజయం చాలా ప్రత్యేకం కానీ ఇక్కడితో ఆగిపోమని చెప్పాడు. "మా ముందు పెద్ద లక్ష్యాలు ఉన్నాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ తిరిగి వస్తోంది. అక్కడ గోల్డ్ మెడల్ గెలవడమే మా తదుపరి మిషన్. అదే ఏడాది జరిగే టీ20 వరల్డ్ కప్‌ను కూడా ముద్దాడాలని ఉంది" అని తన మనసులోని మాటను బయటపెట్టాడు. 1900 ఒలింపిక్స్ తర్వాత దాదాపు 128 ఏళ్లకు క్రికెట్ మళ్ళీ ఒలింపిక్ వేదికపైకి రాబోతుండటంతో, భారత్ అక్కడ తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని పట్టుదలగా ఉంది.

ఒకప్పుడు ఐసీసీ ట్రోఫీ కోసం 11 ఏళ్లు నిరీక్షించిన భారత జట్టు, ఇప్పుడు వరుస విజయాలతో దూసుకుపోతోంది. 2024లో రోహిత్ శర్మ కౌశల్యంతో టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత్, 2025లో న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇప్పుడు 2026లో సూర్య నాయకత్వంలో మళ్ళీ టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఇలా కేవలం మూడేళ్ల వ్యవధిలోనే మూడు ఐసీసీ ట్రోఫీలను గెలిచి ప్రపంచ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా అవతరించింది. టీమిండియా అనుసరిస్తున్న అగ్రెసివ్ అప్రోచ్ ఈ విజయాలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

సూర్య సేన ఇప్పుడు వరుస విజయాల జోరులో ఉంది. వచ్చే ఏడాది(2027)లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమిచ్చే వన్డే వరల్డ్ కప్‌పై భారత్ కన్నేసింది. ఒకవేళ ఆ ట్రోఫీని కూడా గెలిస్తే, క్రికెట్ చరిత్రలో భారత్ ఒక అజేయమైన శకంగా నిలిచిపోతుంది. రోహిత్ పెట్టిన పునాదిని సూర్య పటిష్టం చేస్తూ, యువ ఆటగాళ్లతో జట్టును ఒలింపిక్ గోల్డ్ వైపు నడిపిస్తున్న తీరు చూస్తుంటే.. భారత్ క్రీడా ప్రపంచంలో మరో సంచలనం సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.





Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .

email:kvp6858@gmail.com, website :www.crimecounter.In